
ఖైరతాబాద్ గణపతి వద్ద పోలీసు అధికారులతో గణేశ్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు

సమన్వయంతో విజయం సాధించాం

ఖైరతాబాద్, సెప్టెంబర్ 17(ఆంధ్రజ్యోతి): పోలీసుల సహకారంతో భారీ గణపతి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించామని ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవ కమిటీ పేర్కొంది. రాత్రింబవళ్లు విధులు నిర్వహించి భక్తుల భద్రతో పాటు వచ్చిన ప్రతి ఒక్కరు క్షేమంగా ఇంటికి చేరుకునేలా ఏర్పాట్లు చేసిన పోలీసులకు ఉత్సవాల అడ్‌హాక్ కమిటీ ధన్యవాదాలు తెలిపింది. ఉత్సవ కమిటీ చైర్మన్ సింగరి రాజ్‌కుమార్, కన్వీనర్ సందీప్‌రాజ్, వీణా మాధురి, మాజీ కార్పొరేటర్ జి.కృష్ణయాదవ్, రాంరెడ్డి, మహేందర్‌బాబు, మహేష్‌యాదవ్, అశోక్, లక్ష్మణ్‌యాదవ్, ప్రవీణ్ తదితరులు మాట్లాడుతూ స్థానికులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని ఉత్సవాలు సజావుగా జరగడంలో, భక్తులకు సేవలందించడంలో ముందుకు వచ్చి ఖైరతాబాద్ ఐక్యత ప్రదర్శించారని తెలిపారు.


భారీ గణపతి శోభాయాత్ర ముందు నృత్యాలు చేస్తున్న యువత

ఉత్సవ కమిటీ ఆటా పాట..

ఖైరతాబాద్, సెప్టెంబర్ 17(ఆంధ్రజ్యోతి): ఖైరతాబాద్ గణపతి శోభాయాత్రలో పాటలకు యువత జోష్‌ఫుల్‌గా స్టెప్పులేశారు. 10 రోజుల పాటు సేవలు చేసిన తమ గణపతిని ఉత్సవ కమిటీ ప్రతినిధులు, వాలంటీర్లు, ప్రైవేటు సెక్యూరిటీ సిబ్బంది, యువత ఆట పాటలతో వీడ్కోలు పలికారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే శోభాయాత్రలో పాల్గొనగా దానంను యువత స్టెప్పులేయించారు.


బ్రైట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ప్రసాద పంపిణీ

అడుగడుగునా ప్రసాదాలు, మంచినీరు పంపిణీ

ఖైరతాబాద్, సెప్టెంబర్ 17(ఆంధ్రజ్యోతి): భారీ గణపతి శోభాయాత్రలో అడుగడుగునా పలు సంస్థలు భక్తులకు ప్రసాదాలు, మంచినీరు అందించారు. ఓల్డ్ సీఐబీ క్వార్టర్స్ బ్రైట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాజ్‌దూత్ హోటల్ చౌరస్తాలో పులిహోర ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే దానం నాగేందర్ హాజరై నిర్వాహకులను అభినందించారు. ఇందులో చైర్మన్ అనిల్‌కుమార్, అధ్యక్షుడు జ్ఞానేశ్వర్ యాదవ్, రాజు, ప్రవీణ్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు. దీంతో పాటు వాసవీ సేవా కేంద్రం, ఆర్యవైశ్య సంఘం ఖైరతాబాద్, తదితర సంస్థలు భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.


ప్రత్యేక డ్రెస్ కోడ్, పగిడీలతో ఉత్సవ కమిటీ ప్రతినిధులతో ఖైరతాబాద్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ తదితరులు

పగిడీలతో ఉత్సవ కమిటీ సభ్యుల సందడి

ఖైరతాబాద్, సెప్టెంబర్ 17(ఆంధ్రజ్యోతి): ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవాల్లో పోలీసు అధికారులు, వివిధ శాఖల ప్రతినిధులు, ఉత్సవ కమిటీ సభ్యులు, యువత అందరూ పగిడీలతో సందడి చేశారు. ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవ కమిటీ చైర్మన్ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో దాదాపు 800 పగిడీలు అందజేయగా, వాటిని నిపుణులైన సిబ్బందితో అందరికీ కట్టించారు. దీంతో ఖైరతాబాద్ నిమజ్జనంలో ఎక్కడ చూసినా పగిడీలతో ఉల్లాసంగా కనిపించారు. పోలీసుల అధికారుల నుంచి కానిస్టేబుళ్ల వరకు అందరికీ పగిడీలు ధరింపజేయగా జీహెచ్‌ఎంసీ, విద్యుత్ శాఖ, ఆర్‌అండ్‌బీ, జలమండలి, తదితర అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పగిడీలు ధరించి ఉత్సాహంగా విధులు నిర్వహంచారు. ఉత్సవ కమిటీలో కొందరు ప్రత్యేక డ్రెస్ కోడ్‌తో సందడి చేశారు.


సచివాలయం ఎదుట నిమజ్జనానికి తరలి వచ్చిన జనం


ఎన్టీఆర్‌మార్గ్‌లో గణనాథుల నిమజ్జనాన్ని తిలకిస్తున్న జనం

గంగమ్మ చెంతకు గణనాథులు

ఖైరతాబాద్/జూబ్లీహిల్స్/సనత్‌నగర్ జోన్ బృందం, సెప్టెంబర్ 17(ఆంధ్రజ్యోతి): డప్పు వాయిద్యాలు, డీజే సౌండ్‌లకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ చిన్నారులు, యువత, మహిళలు గణేశుడిని గంగమ్మ చెంతకు చేర్చారు. మంగళవారం వినాయక మండపాల వద్ద లడ్డూ వేలం పాటలు నిర్వహించారు. లడ్డూలను రికార్డు స్థాయి ధర చెల్లించి ఔత్సాహికులు కైవసం చేసుకున్నారు. పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు మండపాలను సందర్శించి వేడుకల్లో పాల్గొన్నారు. మండపాల నిర్వాహకులు, పోలీసులు సమన్వయంతో వ్యవహరించి నిమజ్జన కార్యక్రమాలు సజావుగా సాగేలా చర్యలు తీసుకున్నారు.


వినాయకనగర్‌లో బందోబస్తులో ఉన్న పోలీసులు


బోరబండ నుంచి నిమజ్జనానికి బయలుదేరిన గణనాథుడు


భక్తులకు ప్రసాదం పంపిణీ చేస్తున్న గణేశ్ ఉత్సవ సమితి ప్రతినిధులు


ఎన్టీఆర్‌మార్గ్‌లో గణనాథులతో శోభాయాత్రగా వచ్చిన వాహనాలు, మండప నిర్వాహకులు, భక్తులు


శ్రీనివాస్‌నగర్ వెస్ట్ కాలనీలో గణపతికి పూజలు చేస్తున్న పారిశ్రామికవేత్త దేవిరెడ్డి నాగార్జునరెడ్డి, రవికుమార్, లోకేష్‌కుమార్ తదితరులు


బల్కంపేట సాయిబాబా ఆలయం వద్ద గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న సనత్‌నగర్ మాజీ ఎమ్మెల్యే ప్రసూన


ఎర్రగడ్డ భగత్‌సింగ్ నవయువత మండపం వద్ద పూజలో కాంగ్రెస్ జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఇన్‌చార్జి నవీన్ యాదవ్, నాయకులు


బర్డ్స్ అండ్ బ్లూమ్స్ స్కూల్లో గణేశ్ మండపం వద్ద హోమం నిర్వహించిన పూజారిని సన్మానిస్తున్న స్కూల్ నిర్వాహకులు శశిభూషణ్, శాంతిప్రియ తదితరులు

పలు కూడళ్లలో స్వాగత వేదికలు

- ప్రసాదం, మంచినీటి ఏర్పాటు


శాంతి సంఘం ఏర్పాటు చేసిన స్వాగత వేదికపై పలువురిని సన్మానిస్తున్న సంఘం అధ్యక్షుడు మల్లేష్, సభ్యులు

ఎర్రగడ్డ, సెప్టెంబర్ 17 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని పలు మండపాల్లో నవరాత్రులు ఘనమైన పూజలు అందుకున్న గణనాథులను నిమజ్జనానికి తరలించారు. ఎర్రగడ్డ జాతీయ రహదారిలో స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో పలు ప్రాంతాలలో స్వాగత వేదికలు, ప్రసాదాలు, మంచినీటి పంపిణీ శిబిరాలను ఏర్పాటు చేశారు. ఎర్రగడ్డ చౌరస్తాలో గత 38 సంవత్సరాలుగా శాంతి సంఘం ఎర్రగడ్డ ఆధ్వర్యంలో స్వాగత వేదికను ఏర్పాటు చేస్తున్నారు. ఈ సంవత్సరం ఏర్పాటు చేసిన స్వాగత వేదిక పైనుంచి జాతీయ రహదారిలో వెళ్లే గణేశులకు ఎర్రగడ్డ శాంతి సంఘం అధ్యక్షులు గంటా మల్లేష్ స్వాగతం పలికారు. కార్యక్రమంలో శాంతి సంఘం చైర్మన్ నారాయణస్వామి, అడ్వైజర్ కె.బాల్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ డి.సంజీవ, నాయకులు మహ్మద్ సర్దార్, జి.సుధాకర్, ఎస్‌ఎల్‌ఎం పాషా, దర్శనం నాగేశ్వరరావు, గంట శ్రీనివాస్, ఆర్.ప్రభాకర్, మహమ్మద్ అజార్ షరీఫ్, సి.నర్సింగ్ రావు, డాక్టర్ పి.రవీంద్రబాబు, డి రామచందర్ తదితరులు పాల్గొన్నారు.


ఎన్టీఆర్‌మార్గ్‌లో నిమజ్జనం


లక్ష్మీనర్సింహనగర్ కమ్యూనిటీహాల్‌లో వేలం పాటలో గణేశ్ లడ్డూ రూ. 1,01,101కు సొంతం చేసుకున్న అడ్డాల తరుణ్‌కుమార్

లక్షలు పలికిన లడ్డూలు

- ఫిలింనగర్ దుర్గాభవానీనగర్ ఈదమ్మ, ఎల్లమ్మ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డూను వరుసగా ఏడో సారి రూ.4.10 లక్షలకు దక్కించుకున్న ముత్యాలు
- ఫిలింనగర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన వినాయకుడి 101 కిలోల లడ్డూను రూ.4 లక్షలకు దక్కించుకున్న తన్నీరు మదన్
- మధురానగర్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో కొల్లిపర జయదీప్ రూ.2.23 లక్షలకు లడ్డూని కైవసం చేసుకున్నారు.
- మధురానగర్ నవ యువ నాగ గణపతి మండపంలో రూ.2.15 లక్షలకు లడ్డూ దక్కించుకున్న రవీందర్‌రెడ్డి కుటుంబ సభ్యులు
- ఫిలింనగర్ భగత్‌సింగ్‌కాలనీలో గణపతి లడ్డూ రూ. 1.71 లక్షలకు దక్కించుకున్న జ్యోతి స్వరూప్
- ప్రేమ్‌నగర్ బస్తీలో టీం రామ్ యూవసేన ఏర్పాటు చేసిన మండపంలో లడ్డూ రూ.46 వేలకు దక్కించుకున్న బీఆర్‌ఎస్ పార్టీ నాయకుడు రావుల విజయ్ కుమార్
- మధురానగర్ లోని డీఆర్ఆర్ హౌసింగ్ ప్రాపర్టీ లిమిటెడ్‌లో ఏర్పాటు చేసిన మండపంలో లడ్డూ రూ. 36 వేలకు సొంతం చేసుకున్న ప్రజ్ఞ రీడింగ్ స్టడీ హాల్ వారు
- లక్ష్మీనర్సింహనగర్‌లో రూ. 8,500కు వేలం పాటలో లడ్డూను సొంతం చేసుకున్న దాసరి కిశోర్


గణేశుడితో యువతి


బంజారానగర్‌లో ఉట్టికొడుతున్న యువకుడు

దూసుకొచ్చిన భక్తులు.. లాఠీలకు పనిచెప్పిన పోలీసులు

ఖైరతాబాద్, సెప్టెంబర్ 17(ఆంధ్రజ్యోతి): ఖైరతాబాద్ గణపతి నిమజ్జనం పూర్తయిన అనంతరం బారికేడ్లను ఛేదించుకొని భక్తులు పరుగులు తీయడంతో పోలీసులు లాఠీలకు పని చెప్పారు. ఎన్టీఆర్ మార్గంలో ఖైరతాబాద్ గణపతి నిమజ్జనం కోసం తెలుగుతల్లి చౌరస్తా నుంచి ఇందిరాగాంధీ విగ్రహం వైపునకు వెళ్లే మార్గాన్ని మూసివేసిన పోలీసులు భక్తులు అక్కడి నుంచే నిమజ్జనాన్ని తిలకించేలా చేశారు. నిమజ్జనం జరుగుతున్న రోడ్డు మధ్యనున్న డివైడరును బారికేడ్లతో మూసివేయగా నిమజ్జనం పూర్తయిన అనంతరం చాలామంది భక్తులు సహనం కోల్పోయి పలు చోట్ల బారికేడ్లను తోసేసి నిమజ్జన రోడ్డుపైకి పరుగులు తీశారు. దీంతో పోలీసులు వారిని నియంత్రించేందుకు లాఠీలకు పని చెప్పాల్సివచ్చింది. దీంతో భక్తులు ఒకింత ఆగ్రహానికి గురయ్యారు. ఒకరిని చూపి మరొకరు బారికేడ్లను తోసుకుంటూ బయటకు రావడంతో వందలాదిమంది నిమజ్జన రోడ్డుకు పరుగులు తీయడం కనిపించింది.


నిమజ్జనం అనంతరం బారికేడ్లను తొలగించి ముందుకు వచ్చిన వారిని నియంత్రిస్తున్న పోలీసులు


ఓల్డ్ సుల్తాన్ నగర్‌లో పూజలు చేసిన బస్తీ అధ్యక్షుడు విజయకుమార్, నాయకులు రవిగౌడ్, యాదగిరియాదవ్, మల్లేష్


భక్తులు, ప్రజలకు మందులు అందజేస్తున్న స్టాఫ్‌నర్సు

ఘనంగా ప్రజాపాలన దినోత్సవం


జాతీయ జెండాకు వందన సమర్పణ చేస్తున్న మానసిక ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అనిత, సిబ్బంది


ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మహనీయుల చిత్రపటాలకు నివాళులు అర్పిస్తున్న నిమ్స్ డైరెక్టర్ నగరి భీరప్ప, వైద్యులు

ఎర్రగడ్డ, సెప్టెంబర్ 17 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17ను తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా ప్రకటించింది. ఈ మేరకు ఎర్రగడ్డలోని మానసిక ఆస్పత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్.అనిత ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ 1948 సెప్టెంబర్ 17న రాచరిక పాలన ముగిసి భారత సమాఖ్యలో భాగమైన సందర్భాన్ని పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాపాలన దినోత్సవం నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వం పేర్కొందని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఆస్పత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ సుధారాణి, వైద్యులు చందాని, జార్జిరెడ్డి, సిబ్బంది, కాంట్రాక్టు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

నిమ్స్‌లో..

హైదరాబాద్ సిటీ, సెప్టెంబర్ 17(ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం నిమ్స్‌లో డైరెక్టర్ నగరి భీరప్ప మహనీయుల చిత్రపటాలకు పూలమాల వేసి, జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17 ప్రత్యేకతను, హైదరాబాద్ స్టేట్ ఇండియన్ యూనియన్‌లో కలిసిన విషయాన్ని వివరించారు.

ఈ కార్యక్రమంలో డీన్ లీజా రాజశేఖర్, ఎగ్జిక్యూటివ్ రిజిస్టర్ శాంతివీర్, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ కృష్ణారెడ్డి, వైద్యులు లక్ష్మీభాస్కర్, గంగాధర్, సదాశివుడు, మార్తా రమేష్‌తో పాటు సత్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.


ఎన్‌టీఆర్ భవన్‌లో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న టీడీపీ నేత బక్కని నర్సింహులు తదితరులు

సర్దార్ వల్లభాయ్ పటేల్ వల్లే తెలంగాణకు విమోచనం


అమీర్‌పేట సత్యం టాకీస్ చౌరస్తాలోని భగత్‌సింగ్ విగ్రహం వద్ద భారతమాత చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

అమీర్‌పేట, సెప్టెంబర్ 17(ఆంధ్రజ్యోతి): భారతదేశం నడిబొడ్డున ఉన్న హైదరాబాద్ సంస్థానంపై చర్యలు తీసుకోక తప్పదని నాటి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ సహసోపేత నిర్ణయం తీసుకోవడం వల్లే తెలంగాణకు విమోచనం లభించిందని బీజేపీ మహంకాళి సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షుడు బూర్గుల శ్యామ్‌సుందర్‌గౌడ్ గుర్తు చేశారు. సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం అమీర్‌పేట సత్యం టాకీస్ చౌరస్తాలోని భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సరళ, సనత్‌నగర్ నియోజకవర్గ కన్వీనర్ శ్రీశైలంగౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

యువతి అదృశ్యం


కరిష్మా

సనత్‌నగర్, సెప్టెంబర్ 17 (ఆంధ్రజ్యోతి): యువతి అదృశ్యమైంది. సనత్‌నగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పార్ధీబస్తీకి చెందిన హీరాలాల్ కుమార్తె కలివుల కరిష్మా(22) మంగళవారం ఇంట్లో ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయింది. బంధువులు, స్నేహితుల వద్ద వెతికినా ఆమె ఆచూకీ లభించకపోవడంతో యువతి తండ్రి హీరాలాల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కరిష్మా తెలుగు హిందీ, పార్ధీ భాషలు మాట్లాడుతుందని, ఆచూకీ తెలిసిన వారు సనత్‌నగర్ పోలీసులకు సమాచారమందించాలని సూచించారు.

చెస్ విజేతలు బృహతి, నిదీష్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర అండర్-11 బాలబాలికల చెస్ చాంపియన్‌షిప్‌లో బృహతి, నిదీష్ విజేతలుగా నిలిచారు. ఎల్బీ స్టేడియంలో జరిగిన ఈ పోటీల్లో మొత్తం 33 జిల్లాల నుంచి 243 మంది బాలురు, 76 మంది బాలికలు పాల్గొన్నారు. బాలికల విభాగంలో బృహతి 6 పాయింట్లతో విజేతగా నిలవగా, మహేశ్వరి రన్నరప్ ట్రోఫీతో సరిపెట్టుకుంది. బాలుర విభాగంలో నిదీష్ 6.5 పాయింట్లతో అగ్రస్థానంలో నిలవగా, సాత్విక్, శౌర్య తర్వాతి రెండు స్థానాలను దక్కించుకున్నారు. విజేతలకు రాష్ట్ర చెస్ సంఘం అధ్యక్షుడు కేఎస్ ప్రసాద్ ట్రోఫీలు ప్రదానం చేశారు.

మహాసభను విజయవంతం చేయాలి



ప్లకార్డులను ప్రదర్శిస్తున్న ఉమర్‌ఖాన్ తదితరులు

బౌద్ధనగర్, చిలకలగూడ, సెప్టెంబర్ 17 (ఆంధ్రజ్యోతి): ఆటో కార్మికుల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఈనెల 22, 24న తేదీల్లో కొత్తగూడెంలో నిర్వహించే మహాసభను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ ఏజీటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహ్మద్ ఉమర్‌ఖాన్ కోరారు. ఈ మేరకు ఆయన ఆధ్వర్యంలో మంగళవారం బౌద్ధనగర్‌లోని ఆటో స్టాండ్ వద్ద ప్లకార్డులను ప్రదర్శించారు.



మహేంద్రహిల్స్‌లోని జగన్నాథ (గోశాల)ఆలయంలో మంగళవారం భజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. భక్తిపాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ భక్తిపారవశ్యంలో తేలియాడారు.

(అడ్డగుట్ట - ఆంధ్రజ్యోతి)



చర్లపల్లి రైల్వే స్టేషన్‌లో ఉపాధి కల్పిస్తాం

సికింద్రాబాద్ స్టేషన్ రైల్వే పోర్టర్లకు మంత్రి కోమటిరెడ్డి హామీ

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, సెప్టెంబర్ 17 (ఆంధ్రజ్యోతి): చర్లపల్లిలో తయారవుతున్న కొత్త రైల్వే స్టేషన్‌లో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో పని చేస్తున్న రైల్వే పోర్టర్లకు ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తానని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హామీ ఇచ్చారు. సికింద్రాబాద్- నాగపూర్ మధ్య కొత్త వందే భారత్ రైలు ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొనేందుకు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు వచ్చిన మంత్రిని ఇక్కడ పని చేస్తున్న పోర్టర్లు కలిశారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను శంషాబాద్ ఎయిర్‌పోర్టు తరహాలో అభివృద్ధి చేస్తున్న నేపథ్యంలో ఇక్కడ విధులు నిర్వహిస్తున్న తమకు ఉపాధి లేకుండాపోయే ప్రమాదం ఉందని, రాష్ట్ర ప్రభుత్వం తమను ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. పోర్టర్ యూనియన్ సభ్యుడు వెంకటేశ్ మాట్లాడుతూ, రైల్వే స్టేషన్‌ను శంషాబాద్ ఎయిర్‌పోర్టు తరహాలో మార్పు చేసి ఎస్కలేటర్లు ఏర్పాటు చేయడం వల్ల తమకు ఉపాధి పోతుందని అన్నారు. చర్లపల్లిలో శంషాబాద్ ఎయిర్‌పోర్టు తరహాలో కొత్త రైల్వే స్టేషన్ తయారవుతున్నదని, ఎక్కువ సంఖ్యలో ఎస్కలేటర్లు ఏర్పాటు చేయరని, అక్కడ సికింద్రాబాద్‌లో పని చేస్తున్న రైల్వే పోర్టర్లకు ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తానని మంత్రి వారికి హామీ ఇచ్చారు.



వారాసిగూడలో వృద్ధులకు స్వీట్స్, పండ్లు అందజేస్తున్న బీజేపీ నాయకురాలు మేకల కీర్తి తదితరులు

వృద్ధుల ఆశ్రమంలో ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు

బౌద్ధనగర్, సెప్టెంబర్17 (ఆంధ్రజ్యోతి): ప్రధానమంత్రి నరేంద్రమోదీ జన్మదిన వేడుకలను వారాసిగూడలోని వృద్ధుల ఆశ్రమంలో మంగళవారం నిర్వహించారు. బీజేపీ నాయకురాలు మేకల కీర్తి వృద్ధుల మధ్య కేక్‌ను కట్ చేసి వారికి తినిపించారు. అనంతరం వృద్ధులకు స్వీట్లు, పండ్లు, ఇతర వస్తువులు అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ మహాకాళి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, నాయకులు కన్నాభిరామ్, నాగరాణి, నాగమణి, రాజ్‌కుమార్, మమత పాల్గొన్నారు. అంతకు ముందు సంజీవపురం చౌరస్తాలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు.

మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేసిన కార్పొరేటర్ కొంతం దీపిక

రెజిమెంటల్ బజార్, సెప్టెంబర్ 17 ఆంధ్రజ్యోతి): ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మ దినం సందర్భంగా ఆయన చిత్రపటానికి కార్పొరేటర్ కొంతం దీపిక సికింద్రాబాద్ మనోహర్ థియేటర్ వద్ద క్షీరాభిషేకం చేశారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కొంతం నరేష్, జిత్తు గుప్తా, నరేందర్, సురేష్, రాహుల్, రామచందర్, నాని, ప్రశాంత్, కుమార్, శివ తదితరులు పాల్గొన్నారు.

కోట సచ్చిదానంద శాస్త్రి మృతికి సంతాపం

చిలకలగూడ, సెప్టెంబర్ 17 (ఆంధ్రజ్యోతి): హరికథా పితామహుడు, పద్మశ్రీ కోట సచ్చిదానంద శాస్త్రి మృతికి దక్షిణ మధ్య రైల్వే, లలిత కళాసమితి మాజీ కార్యదర్శి మంత్రి భుజంగరావు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. 1997వ సంవత్సరంలో సికింద్రాబాద్, రైల్ కళారంగ్‌లో నిర్వహించిన హరికథాగాన మహోత్సవంలో సచ్చి దానంద శాస్త్రి పాల్గొన్నారని ఆయనతో గల అనుభవాలు, జ్ఞాపకాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. మాజీ రైల్వే ఉద్యోగి శ్రీనివాస్ కూడా సంతాపం వ్యక్తం చేశారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

మేడ్చల్ కలెక్టరేట్‌లో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం



జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి

మేడ్చల్ సెప్టెంబర్ 17 (ఆంధ్రజ్యోతి): ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రాష్ట్ర అభివృద్ధి కోసం పాటుపడుతున్నామని ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రజాపాలన దినోత్సవ వేడుకలు మంగళవారం మేడ్చల్ కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లా ప్రగతిని నివేదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజలకు పారదర్శకమైన పాలన అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్లు రాధికాగుప్తా, విజయేందర్‌రెడ్డి, డీసీపీ కోటిరెడ్డి, డీఆర్‌వో హరిప్రియ, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, తోటకూర వజ్రేష్‌యాదవ్, హరివర్ధన్‌రెడ్డి, ప్రభాకర్‌గౌడ్, ఆయా శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ చైర్మన్‌లు, మేయర్లు పాల్గొన్నారు.

గణేశుడికి ఘన వీడ్కోలు

ప్రత్యేక పూజలు .. లడ్డూ వేలం పాటలు.. నిమజ్జనాలు

బస్తీలు.. కాలనీలు... రహదారులు... ఎక్కడ చూసినా గణేశుడి నామస్మరణతో మార్మోగాయి. వినాయక చవితి ఉత్సవాల్లో 11వ రోజైన మంగళవారం వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు.. అన్నదానాలు.. లడ్డూల వేలం పాటలతో సందడి నెలకొంది. లడ్డూ వేలం పాటలు ముగిశాక పార్వతీ తనయుడిని తీన్మార్‌డప్పులు.. యువకులు నృత్యాలు, కేరింతలు, బాణసంచా కాల్పుల నడుమ ఊరేగింపుగా నిమజ్జనానికి తరలించారు. నిమజ్జనానికి తరలివస్తున్న ఏకదంతుడికి పలు చోట్ల హిందూ సంఘాల ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. భక్తులకు స్వామివారి ప్రసాదం, తాగునీరు పంపిణీ చేశారు.

● సికింద్రాబాద్, కంటోన్మెంట్, సనత్‌నగర్ జోన్ల బృందం



రథం లాగుతున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేశ్

కనుల పండుగగా రథోత్సవం

రెజిమెంటల్‌బజార్, సెప్టెంబర్ 17(ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ గణేశ్ ఆలయం ఆధ్వర్యంలో నిర్వహించిన రథోత్సవం వైభవంగా సాగింది. మంగళవారం సాయంత్రం ఆలయం నుంచి ప్రారంభం రథోత్సవం రెజిమెంటల్‌బజార్ వీధుల మీదుగా వినాయక సాగర్ వరకు సాగింది. కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేశ్, కార్పొరేటర్ కొంతం దీపిక, జీహెచ్‌ఎంసీ మాజీ కో ఆప్షన్ సభ్యుడు నర్సింహ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



చిలకలగూడలో ఓం శ్రీసాయి ఫ్రెండ్స్ మండపంలో గణేశుడికి పూజలు చేస్తున్న నిర్వాహకులు



లాలాపేట్‌లోని చంద్రబాబునగర్‌లోని వినాయకుడిని మంగళవారం నిమజ్జనానికి తరలించారు. బస్తీ అధ్యక్షుడు కోళ్ళ వెంకటేశ్ యాదవ్, హరి యాదవ్ సంతోష్ పాల్గొన్నారు



బల్కంపేట సాయిబాబా గుడి వద్ద మండపంలో గణేశుడికి హారతి ఇస్తున్న సనత్‌నగర్ మాజీ ఎమ్మెల్యే కాట్టగడ్డ ప్రసూన



మైలార్‌గడ్డలోని స్వాగత వేదిక వద్ద భక్తులకు ప్రసాదం పంపిణీ చేస్తున్న సీతాఫల్‌మండి డివిజన్ కార్పొరేటర్ సామల హేమ, నిర్వాహకులు కరాటే రాజు తదితరులు



భోలక్‌పూర్ కృష్ణానగర్‌లోని ఎవర్‌గ్రీన్ ఫ్రెండ్స్ అసోసియేషన్ వినాయక నిమజ్జన ఊరేగింపు



చిలకలగూడ నుంచి నిమజ్జనానికి బయలు దేరిన గణనాథుడు



ఓల్డ్ బోయిగూడ ఫ్రెండ్స్ అసోసియేషన్ మండపంలోని లడ్డూను రాణిగంజ్‌కు చెందిన జి.రూపేష్ కుమార్, మోండా మార్కెట్‌కు చెందిన పొద్దుటూరి రంగనాథ్‌లు సంయుక్తంగా రూ.101 లక్షలకు దక్కించుకున్నారు.



వైఎంసీఏ గణనాథుని వద్ద 111 కిలోల లడ్డూను చంద్రశేఖర్ లక్కీ డ్రాలో దక్కించుకున్నారు



నిమజ్జనానికి తరలి వెళ్లే ముందు గణనాథునికి పూజలు చేస్తున్న ఆదర్శ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు



చిలకలగూడ, శ్రీదేవి థియేటర్ వద్ద లడ్డును రూ.51 వేలకు కైవసం చేసుకున్న అల్వాల్ వాసి సాయికుమార్



అన్నదానాన్ని ప్రారంభిస్తున్న కనుకల జనార్దన్‌రెడ్డి, పాండుయాదవ్

ఘనంగా ధ్యానాంజనేయ ఆలయ వార్షికోత్సవం

బోయినపల్లి, సెప్టెంబర్17(ఆంధ్రజ్యోతి): కంటోన్మెంట్ ఆరో వార్డు పరిధిలోని మేడ్చల్ జాతీయ రహదారిలో ఉన్న ధ్యానాంజనేయ ఆలయం వార్షికోత్సవ వేడుకలు ప్రముఖ పారిశ్రామికవేత్త రాజేందర్‌యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరిగాయి. మాజీ ఎంఎల్‌సీ కనుకల జనార్ధన్‌రెడ్డి, కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యుడు పాండుయాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు సిద్ధిరామిరెడ్డి, సుశాంత్, ఓంకార్, మహేందర్ బాస్కర్, ఆనంద్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

గణేశ్ ఊరేగింపులో ఘర్షణ: ఇద్దరిపై కేసు

అడ్డగుట్ట, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : వినాయకుడి నిమజ్జనం ఊరేగింపులో అకారణంగా ఓ వ్యక్తిపై దాడికి పాల్పడిన ఇద్దరిపై కేసు నమోదైంది. తుకారాంగేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శంకర్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. అడ్డగుట్ట మొండిబండ నగర్ బస్తీ నుంచి అడ్డగుట్ట కమ్యూనిటీ హాల్ వైపుగా సోమవారం అర్ధరాత్రి సమయంలో గణనాథుడి ఊరేగింపు వస్తోంది. అక్కడ ఓ బైకు ఊరేగింపునకు అడ్డుగా ఉందని రాంచందర్ అనే వ్యక్తి బైకులను పక్కన బెట్టేందుకు ప్రయత్నించాడు. బైకుల యజమానులు షాను (19), అనీష్ (25)లు తమ బైకులను ఎందుకు జరుపుతున్నావంటూ రాంచందర్‌తో ఘర్షణ పడి దాడికి దిగారు. రాంచందర్‌కు తీవ్ర గాయాలు కావడంతో వెంటనే తుకారాంగేట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు కేసు నమోదు చేసుకున్న పోలీసులు వివిధ కోణాల్లో దర్యాప్తు చేశారు. అకారణంగానే ఇద్దరు వ్యక్తులు రాంచందర్‌పై దాడి చేశారని దర్యాప్తులో వెల్లడైంది. వెంటనే ఇద్దరిపై కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు.

దివ్యాంగుల అభ్యున్నతికి కేంద్ర ప్రభుత్వం కృషి: ఎంపీ ఈటల



లబ్ధిదారులకు మొబైల్‌ఫోన్లు, బ్యాటరీతో నడిచే ట్రైసైకిళ్లను అందజేస్తున్న ఎంపీ ఈటల రాజేందర్, సంస్థ డైరెక్టర్ రామ్‌కుమార్

బోయినపల్లి, సెప్టెంబర్ 17 (ఆంధ్రజ్యోతి): దివ్యాంగుల అభ్యున్నతికి కేంద్రప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని, దివ్యాంగుల కోసం ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎన్నో పథకాలను అమలు చేస్తున్నారని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ అన్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధి బోయినపల్లిలో నిపిడ్ (నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ ద ఎంపవర్‌మెంట్ పర్సన్స్ విత్ ఇంటెలెక్చువల్ డిజేబిలిటీస్) ఆడిటోరియంలో మంగళవారం దివ్యాంగుల అభ్యున్నతికి కోసం సహాయ ఉపకరణాల పంపిణీ చేశారు. ఎంపీ ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా పాల్గొని సంస్థ డైరెక్టర్ రామ్‌కుమార్‌తో కలిసి జ్యోతి ప్రజల్వన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జాతీయ, రాష్ట్ర నిధి ద్వారా దివ్యాంగులకు జాబ్ ఆఫర్ లెటర్‌లను, అర్హులైన లబ్ధిదారులకు మొబైల్ ఫోన్లు, బ్యాటరీతో నడిచే ట్రైసైకిళ్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, దివ్యాంగుల అభ్యున్నతికి తన తోడ్పాటును అందించటానికి సహాయ సహకారాలందిస్తాన న్నారు. కేంద్రప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకుడు భానుకా మల్లికార్జున్, కొల్లి నాగేశ్వరరావు, సంజయ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విశ్వకర్మ భగవానుని యజ్ఞ మహోత్సవం



యజ్ఞ మహోత్సవంలో పూజలు చేస్తున్న విశ్వకర్మీయులు

రాంగోపాల్‌పేట్, సెప్టెంబర్ 17 (ఆంధ్రజ్యోతి) : సికింద్రాబాద్ సోమసుందరం వీధిలోని విశ్వకర్మ సంఘ భవనంలో మంగళవారం విశ్వకర్మ భగవానుని యజ్ఞ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం ధ్వజారోహణం, జ్యోతి ప్రజ్వలన, శ్రీమహాగణపతి పూజ, విశ్వకర్మ భగవానుని యజ్ఞం, ఊరేగింపు అనంతరం మహా నైవేద్యం, ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ భగవానుని లడ్డూ ప్రసాదానికి వేలం పాట నిర్వహించగా సంఘ సంయుక్త కార్యదర్శి అయిల సంతోష్ రూ. 36 వేలకు కైవసం చేసుకున్నారు. చిన్నారులు ఆరాధ్య, అభినయలు ఆలపించిన కీర్తనలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సంఘ గౌరవ సలహాదారులు బుద్దారం సుధాకర్ చారి, పొలాన గిరి కృష్ణ, రాష్ట్ర సంఘ నాయకులు దుబ్బాక కిషన్ రావు, మదన్ మోహన్‌చారి పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న విశ్వబ్రాహ్మణులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా సంఘ అధ్యక్షుడు గోపాలపురం ప్రకాష్, ప్రధాన కార్యదర్శి గిర్మాపురం భాస్కరా చారి, ఉపాధ్యక్షుడు కటకం చక్రపాణి, సాంఘీక సంక్షేమ శాఖ చైర్మన్ బౌరంపేట వీరాచారి ఇతర కమిటీ సభ్యులు ఏర్పాట్లను గావించారు.

ఉచిత వైద్యశిబిరం



సామూహిక వినాయక నిమజ్జనం సందర్భంగా రాణిగంజ్ బాంబే హోటల్ చౌరస్తాలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేసి వైద్య సేవలు అందిస్తున్న పాల్‌దాస్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది. -(రాంగోపాల్‌పేట్ - ఆంధ్రజ్యోతి)

తెలంగాణ విమోచన దినోత్సవం



సీతాఫల్‌మండిలో జరిగిన తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న బీజేపీ మహంకాళి జిల్లా ప్రధానకార్యదర్శి మేకల సారంగపాణి తదితరులు



ఇందిరానగర్‌కాలనీలో నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు రవిప్రసాద్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ స్వరూప తదితరులు



పికెట్ క్యాంపు కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేసిన ఎమ్మెల్యే శ్రీగణేశ్

ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

మారేడుపల్లి, సెప్టెంబర్ 17 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ సంస్థానానికి స్వేచ్ఛ స్వతంత్ర్యం వచ్చింది అంటే దానికి కారణం ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని కంటోన్మెంట్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీగణేష్ కొనియాడారు. మంగళవారం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం పురస్కరించుకొని పికెట్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే శ్రీగణేశ్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీరామ్ ఆనంద్, ఎస్.వెంకటేష్, నాగేష్ యాదవ్, బల్వంత్ రెడ్డి, సంతోష్ యాదవ్, సంకి రవిందర్, రవీందర్ గుప్తా, సరిత, సురేఖ, వెంకటేశ్వర్లు, బాబూరావు, నర్సింగ్ యాదవ్‌తో పాటు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ కార్యక్రమంలో మంగళవారం ఓయూ ఆర్ట్స్ కాలేజీ ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించిన ఓయూ విద్యార్థి నాయకుడు వలిగొండ నర్సింహ. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు శివ శంకర్, కోటేశ్, మల్లికార్జున్, హరి తదితరులు పాల్గొన్నారు. - (తార్నాక, ఆంధ్రజ్యోతి)

తెలంగాణ విలీనదినోత్సవం



తెలంగాణ విలీన దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ క్లాక్‌టవర్ వద్ద గల అమరవీరుల స్థూపం వద్ద టీడీపీ మల్కాజిగిరి పార్లమెంట్ జనరల్ సెక్రటరీ గౌరీశంకర్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. టీఎన్ నరహరి, ఎం రాజు, ఎస్‌కె బాబు, నాందేవ్, దత్తన్న, నర్సింగ్ రావు, శంకర్, సునీల్, రాజు పాల్గొన్నారు.

-(రెజిమెంటల్‌బజార్-ఆంధ్రజ్యోతి)

ముఖ్యమంత్రి వ్యాఖ్యలపై బీఆర్‌ఎస్ నిరసన



తిరుమలగిరి సెప్టెంబర్ 17 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను నిరసిస్తూ బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం బొల్లారం బజార్‌లో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి బోర్డు మాజీ సభ్యుడు లోక్‌నాథ్ పాలాభిషేకం చేశారు. కార్యక్రమములో 8వ వార్డ్ బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు కేజీ రవికుమార్, చందు, బాలరాజు, గిరి తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్‌కు వెళ్లిన గృహిణి అదృశ్యం

బోయినపల్లి, సెప్టెంబర్17(ఆంధ్రజ్యోతి): కూరగాయల కోసమని ఇంటి నుంచి మార్కెట్‌కు వెళ్లిన ఓ గృహిణి అదృశ్యమైన ఘటన బోయినపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై శివశంకర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిశా రాష్ట్రానికి చెందిన పంకజ్ భార్య పాయల్(19)లతో కలిసి కొంతకాలంగా ఓల్డ్ బోయినపల్లి మిలటరీ డయిరీ ఫామ్ వద్ద నివాసముంటున్నారు. సోమవారం ఉదయం కూరగాయలకు అని మార్కెట్‌కు వెళ్లిన పాయల్ ఇంటికి తిరిగిరాలేదు. ఆమె కోసం పలు చోట్ల గాలించిన ఫలితం లేకపోవడంతో పంకజ్ తన భార్య కనిపించడం లేదని బోయినపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సనత్‌నగర్ ఠాణా పరిధిలో యువతి..



కరిష్మా

సనత్‌నగర్, సెప్టెంబర్ 17(ఆంధ్రజ్యోతి): యువతి అదృశ్యమైన ఘటన సనత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పార్థీ బస్తీకి చెందిన హీరాలాల్ కుమార్తె కలివుల కరిష్మా (22) ఇంట్లో వారికి చెప్పకుండా ఎటో వెళ్లిపోయింది. బంధువులు, స్నేహితుల వద్ద వెతికినా ఆచూకీ లభించకపో వడంతో యువతి తండ్రి హీరాలాల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కరిష్మా తెలుగు హిందీ, పార్థీ భాషలు మాట్లాడగలదని, ఆచూకీ తెలిసిన వారు సనత్‌నగర్ పోలీసు లకు సమాచారం ఇవ్వాలని కోరారు.